హామీలను వెంటనే అమలు చేయాలి

సమావేశంలో పాల్గొన్న గజేందర్‌గౌడ్ తదితరులు

షాబాద్, జూన్ 3: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగే గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భారతీయ కిసాన్ సంఘ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పార్టీలకతీతంగా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. రైతులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో సోనిశ్రీ, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గసభ్యులు సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గసభ్యుడు చంద్రబాబు, వివిధ గ్రామాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

మండలస్థాయి బడిబాట కమిటీ

నూతన కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో క్రాంతికిరణ్

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 3 : ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన బడిబాట కార్యక్రమం నిర్వహణ కోసం ఇబ్రహీంపట్నం మండలంలో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో క్రాంతి కిరణ్ తెలిపారు. కమిటీలో విద్యాధికారి వెంకట్‌రెడి, ఐసీడీఎస్ సీడీపీవో శాంతిశ్రీ, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేందర్, కార్మికశాఖ అధికారి ఆంజనేయులుతో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

హరీశ్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండు, తదితరులు

పెద్దఅంబర్‌పేట, జూన్ 3: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు సోమవారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధనం ప్రవీణ్‌కుమార్ హరీశ్‌రావును కలిసి హ్యాపీ బర్త్‌డే చెప్పారు.

తాగునీటి సరఫరా సక్రమంగా చేపట్టాలి

- అనుమతులు లేకుండా రోడ్డువేయించిన ఆర్‌అండ్‌బీ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్ : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, మే 3 : ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు అనుబంధ గ్రామం మేటిళ్లలో అనుమతులు లేకుండా ప్రైవేటు వెంచర్‌కు రోడ్డు వేసిన ఆర్‌అండ్‌బీ అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్‌పై ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేష్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ అంశాలపై సమావేశంచలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిపై తమ పచ్చని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, దీనిపై ఎక్సైజ్‌శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని ఎంపీపీ కోరారు. దీనిపై స్పందించిన ఎక్సైజ్ సీఐ సీతారాంరెడ్డి మాట్లాడుతూ..మత్తు పదార్థాల నిర్మూళనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీశైలం, ఆంజనేయులు, అరుణమ్మ, అనసూయ, మంగ, ఎంపీడీఓ క్రాంతికిరణ్, సీడీపీవో శాంతిశ్రీ, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోరం లేదని సమావేశం వాయిదా

మొయినాబాద్ : ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేశారు. ఈ నెల 3వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని వారం రోజులుగా కసరత్తు చేసి ఎజెండాను తయారు చేశారు. మండలంలో ఎంపీపీతో కలిసి 17 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా.. ఎంపీపీ నక్షత్రం, వైస్ ఎంపీపీ మమత, రెడ్డిపల్లి ఎంపీటీసీ శ్రీనివాస్, శ్రీరాంనగర్ ఎంపీటీసీ రాంరెడ్డి మాత్రమే హాజరయ్యారు. సమావేశం నిర్వహించడానికి సభ్యుల రాక కోసం 12 గంటల వరకు ఎంపీపీ , అధికారులు వేచి ఉన్నారు. ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో కోరం లేదని సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ నక్షత్రం ప్రకటించారు. సమావేశానికి ఎంపీడీవో సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవో రాగమ్మ, హెచ్‌వో అశోక్, సూపరిటెండెంట్ సులోచన, ఏఈలు హమ, రాజేశ్‌బాబు, సోషల్ వెల్ఫేర్ అధికారి జోత్స్న, హెల్త్ సూపర్‌వైజర్ ఉమామహేశ్వర్ తదితరులు హాజరయ్యారు.

మొయినాబాద్ : సమావేశానికి సభ్యులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

కేసులను పరిష్కరించుకోవాలి

రిటైర్డ్ జడ్జి సాంబశివరావును పలు విషయాలు అడిగి తెలుసుకుంటున్న ఏసీపీ బాలాజీ

చేవెళ్లటౌన్, జూన్ 3: రాజీ మార్గం ద్వారా లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని రిటైర్డ్ జడ్జి సాంబశివరావు, రాజేంద్రనగర్ ఏసీపీ బాలాజీ అన్నారు. మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో జరుగుతున్న ట్రాఫిక్ లోక్ అదాలత్‌ను సోమవారం రాజేంద్రనగర్ ఏసీపీ బాలాజీ సందర్శించి రిటైర్డ్ జడ్జి సాంబశివరావును పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం తాగి పట్టుబడిన వాహన దారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. లోక్ అదాలత్‌లో 55 కేసులు పరిష్కరించి, రూ. 1.41 లక్షలు ఫైన్ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఎస్ఐ విఠల్ రెడ్డి, కోర్టు , పోలీసులు సిబ్బంది కవిత పాల్గొన్నారు.

దివ్యాంగుల హామీలను నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య

ఇబ్రహీంపట్నం, జూన్ 3 : ఎన్నికల ముందు దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులు, వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి...తుంగలో తొక్కుతున్న రేవంత్‌రెడ్డి సర్కారుపై పోరాటానికి అందరు సిద్ధ కావాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 6 నెలలు గడుస్తున్నా నేటికి పింఛన్లు పెంచి అందించకపోవటం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ సర్కారుపై పోరాటానికి నడుం బిగించి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గువ్వల యాదయ్య, శ్రీనివాస్, బాలరాజు, సంజీవ, సురేశ్, రవి తదితరులున్నారు.

పరామర్శ.. ఆర్థికసాయం

కడ్తాల్, జూన్ 3 : మండల కేంద్రానికి చెందిన డిల్లీ శ్రీనివాస్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ రూ.5 వేలు, ఎంపీటీసీ రూ.5 వేలు, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ రూ.2 వేలు, యువజన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రాఘవేందర్ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు లాయక్‌అలీ, బీచ్చానాయక్ బుచ్చయ్య పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్‌టౌన్, జూన్ 3: షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం ఉష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సెల్ నంబర్ 9959226287 ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

ర్యాలీలు నిషేధం

ఇబ్రహీంపట్నం, జూన్ 3 : సార్వత్రిక ఎన్నికల లెక్కింపు మంగళవారం నిర్వహించనున్నందున ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కారాయలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 48 గంటల పాటు ర్యాలీలు, మీటింగ్‌లు నిర్వహించరాదని, బాణసంచా కాల్చకూడదని, లౌడ్‌స్పీకర్లు పెట్టరాదని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆలయంలో హుండీ చోరీ

మొయినాబాద్, జూన్ 3 : ఒక ఆలయంలో చోరీ జరిగిన ఘటన మరువక ముందే మరో ఆలయంలో చోరీ జరిగింది. మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆదివారం రాత్రి హుండీని ఎత్తుకెళ్లి ఆలయం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణంలోని అంగన్‌వాడీ కేంద్రం పక్కన పడేశారు. సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులకు హుండీ కనిపించకపోవడంతో గ్రామస్తులకు చెప్పారు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కడ్తాల్, జూన్ 3 : బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు నాయకులు అన్నారు. ఆమనగల్లు నుంచి మాల్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలని కోరుతూ సోమవారం మహేశ్వరం డిపో మేనేజర్ మోహన్‌రెడ్డిని కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారని తెలిపారు. ఆమనగల్లు నుంచి గౌరారం, శెట్టిపల్లి, ముద్విన్, చరికొండ, మేడిపల్లి గ్రామాల మీదుగా మాల్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి డీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు మహేశ్, యాదయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో పండ్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం, జూన్ 3 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురాల ముగింపు సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అరవింద్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేండ్లు అభివృద్ధి పరుగులు తీసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. కార్యక్రమంలో బర్తాకి రాజు, గరిగె శేఖర్‌గౌడ్, వినయ్, సంపత్, ఉదయ్ తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, (తలకొండపల్లి), జూన్ 3: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో వారం రోజుల క్రితం కేబుల్ నెట్ వర్క్‌లో పని చేస్తున్న మన్యం విధి నిర్వహణలో భాగంగా, విద్యుత్ స్తంభంపైకి ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ పట్టణంలోని దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం బాధితుడు బాలానగర్ మండలంలోని చిన్న రేవెల్లి గ్రామంలో ఇంటి దగ్గరే ఉంటున్నాడు. సోమవారం మండల కేబుల్ ఆపరేటర్ల సంఘం సభ్యులు మన్యంని పరామర్శించి, అసోసియేషన్ తరుపున రూ.26 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట వెల్జాల్, కందుకూర్ గ్రామాల ఎంఎస్‌వోలు ఆంజనేయులు, కేబుల్ ఆపరేటర్లు చంద్రకుమార్, రాజశేఖర్, సాయిబాబా, తిరుపతయ్యగౌడ్, లక్ష్మీనారాయణ, రహీం, రవి, శ్రవణ్‌కుమార్, తిరుపతయ్య, మల్లేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

విరాళం అందజేస్తున్న సత్తయ్య

యాచారం, జూన్ 3: మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో పునర్నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వీరబొమ్మల శ్రీనివాస్‌గుప్తాకు సోమవారం రూ.2,60,113ల చెక్కును అందజేశారు. గతంలో రూ. 2,50,000, ప్రస్తుతం రూ.2,60,113లను రెండు విడుతలుగా మొత్తం రూ.5,11,1 13లను అందించినట్లు చైర్మన్ తెలిపారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి

ఆమనగల్లు : ఎరువులు, మందులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి, ఎస్ఐ బలరాంనాయక్

ఆమనగల్లు, జూన్ 3 : విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి డీలర్లను హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఆకుతోటపల్లి గేట్, ముర్తూజపల్లి గేట్, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో పలు ఫర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్ డీలర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఏవో మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువుల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు రసీదులు తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ బలరాం నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, డీలర్లు నరేశ్ రెడ్డి, మల్లేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : చేగూరులో ఫర్టిలైజర్ షాపును పరిశీలిస్తున్న అధికారులు, పోలీసులు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

నందిగామ : నందిగామ మండలం చేగూరు గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులను సోమవారం వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ నాయక్, నందిగామ ఎస్ఐ గోపాల కృష్ణ డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం గుర్తింపు ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని, విత్తనాల కొనుగోలు రసీదును పంటలు చేతికి వచ్చే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

విజేతలకు బహుమతులు అందజేత

మంచాల, జూన్ 3 : అస్మత్‌పూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్ గూడలో నెల రోజుల నుంచి నిర్వహించిన చాంద్‌ఖాన్ గూడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. విజేతలకు సోమవారం సాయంత్రం మాజీ సర్పంచ్ నౌసు హరిప్రసాద్ నగదుతో పాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. మొదటి బహుమతి గుజరాత్ టైటానిక్ జట్టుకు రూ. 20వేల నగదు, ట్రోఫీ, రెండవ బహుమతి లక్నోసూపర్ జెంట్ రూ. 10 వేలు, మూడవ బహుయతి సన్‌రైజర్ హైదరాబాద్‌కు రూ. 10 వేల నగదుతో పాటు ట్రోఫీని జట్టు సభ్యులకు అందజేశారు. అదే విధంగా చిత్తాపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, నాయకులు గంట భిక్షపతి, శివ, మాదం నరేందర్, ఎడ్ల గణేశ్, శేఖర్, రావుల జంగయ్య పాల్గొన్నారు.

మంచాల : విజేతకు నగదు, ట్రోఫీని అందజేస్తున్న మాజీ సర్పంచ్

చేవెళ్ల రూరల్ : విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌ను అందజేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంజన్‌గౌడ్

అంతారంలో క్రికెట్ టోర్నమెంట్

చేవెళ్ల రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ అంతారం సీనియర్ నాయకుడు అంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమవారం మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి (రన్నరప్) రూ.3 వేలతో పాటు షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో మొదటి బహుమతి విజేత టీం సభ్యులు సిద్ధు, ఎం.రామస్వామి, పాండు, అక్రం, ప్రభుత్వ ఉపాధ్యాయులు శేఖర్, యూసూఫ్, మాజీ ఉప సర్పంచ్ అనసూయెల్లన్న, బీఆర్ఎస్ నాయకులు వీరాంజనేయులు, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకారం

మల్లు రవికి వినతిపత్రం అందజేస్తున్న చిరువ్యాపారులు

ఆమనగల్లు, జూన్ 3 : షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకారం అందిస్తానని మాజీ ఎంపీ మల్లు రవి చిరువ్యాపారులకు హామీ ఇచ్చారు. సోమవారం ఆమనగల్లు మండల కేంద్రానికి విచ్చేసిన మాజీ ఎంపీ మల్లురవికి చిరువ్యాపారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ వస్పుల జంగయ్య, నాయకులు ఖలీల్, కొప్పు జంగయ్య, దశరథం, జంతుక యాదయ్య, ఖాధర్, శివలింగం, మైసయ్య, ధోని, గణేశ్, చిరు వ్యాపారులు గాజుల శ్రీను, నరేందర్, సుధాకార్, వెంకటేశ్, దుర్గమ్మ, పార్వతమ్మ, అమృతమ్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఆమనగల్లు, జూన్ 3 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. మున్సిపాలిటీలో ఆదివారం కురిసిన వర్షాలకు కొన్ని కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలు నీటితో నిండిపోవడంతో ఆయా కాలనీల్లో పర్యటించి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించి శానిటేషన్ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చెత్తను కాలనీ రోడ్ల మీద వేయకుండా చెత్త డబ్బాల్లో వేసి చెత్త సేకరణ ఆటోకు అందజేయాలని కోరారు. అనంతరం సురసముద్రం చెరువు కట్ట బతుకమ్మ ఘాట్ వద్ద పూర్తిగా మట్టి కొట్టుకుపోయిన విషయం తెలుసుకుని ఆ ప్రదేశాన్ని మున్సిపల్ చైర్మన్ రాంపాల్ తో కలిసి పరిశీలించారు. ఇరిగేషన్ ఏఈకి సమాచారం అందించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు విజయ్‌కృష్ణ, నాయకులు గోరటి నర్సింహ్మ, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ప్లాట్లు అమ్మాడు.. భూమి నాదంటూ నోటీసులు

- తమకు న్యాయం చేయాలని అధికారులకు బాధితుల వినతి

మొయినాబాద్, జూన్ 3 : రైతు తమకున్న భూమిని ప్లాట్లు చేసి ముప్పై మూడు ఏండ్ల క్రితం అమ్మి... ఆ భూమి నాది.. ఇండ్లు కట్టుకున్న వారు ఇండ్లు ఖాళీ చేయాలని వారికి నోటీసులు ఇచ్చాడు ఆ భూమి యజమాని. ప్లాట్లు అమ్మిన వ్యక్తే తమ భూమిలో ఇండ్లు కట్టుకున్నారని నోటీసులు పంపడం అన్యాయమని తమకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మైబూబ్‌కు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 255లో ఎకరం పొలం ఉంది. అయితే 1991లో ఆ భూమిని ప్లాట్లుగా చేసి గ్రామస్తులకు బాండ్ పేపర్లు రాసి 15 మందికి అమ్మాడు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇండ్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు. ముప్పై ఏండ్ల నుంచి నివాసం ఉంటూ గ్రామ పంచాయతీకి ఆదాయ పన్ను చెల్లించడంతో పాటు కరెంట్ బిల్లు, నల్లా బిల్లు కూడా చెల్లిస్తున్నారు. ముప్పై మూడు ఏండ్ల కింద బాండ్ పేపర్లు రాసుకోవడం తప్పా, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడంతో ప్లాట్లు అమ్మిన వ్యక్తికి ధరణి పాస్ బుక్ వచ్చింది. తాము ఇండ్లు కట్టుకున్న భూమి తనదేనని పాస్ పుస్తకం ఉందని, ఇండ్లు ఖాళీ చేయాలని నోటీసులు పంపినట్లు వారు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం అధికారులకు బాధితులు వినతిపత్రం అందించారు.